ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 19.06.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

**1.** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో 'ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' కింద రెండు వేల 400 కోట్ల రూపాయల విలువైన ప్రోత్సాహకాలను పంపిణీ చేయనున్నారు.

**2.** వచ్చే నెల 1వ తేదీ నుండి అమలులోకి రానున్న (VB-G RAM G) చట్టం, 2025 విస్తృత అమల్లో సహాయపడేందుకు ప్రభుత్వం దేశవ్యాప్తంగా వందకు పైగా ఏరియా ఆఫీసర్లను మోహరించనుంది.

**3.** జాతీయ సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన మిషన్ కింద ఇంత వరకు 7 కోట్ల 19 లక్షల మంది వ్యక్తులకు స్క్రీనింగ్ చేసి 20 లక్షల మంది carrier లను గుర్తించారు.

**4.** ఫిఫా ప్రపంచకప్ ఫుట్ బాల్ లో మెక్సికో నాకౌట్ రౌండ్ ఆఫ్ 32కు అర్హత సాధించిన మొదటి దేశంగా నిలిచింది.

**PM – VBRY:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో 'ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' కింద రెండు వేల 400 కోట్ల రూపాయల విలువైన ప్రోత్సాహకాలను పంపిణీ చేయనున్నారు. గత ఏడాది ఆగస్టు నుండి ఈ పథకం కింద 63 లక్షల మందికి పైగా ఉద్యోగులను అధికారిక శ్రామిక శక్తిలోకి తీసుకువచ్చామని, వారిలో దాదాపు 30 శాతం మంది మహిళలు ఉన్నారని కార్మిక ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ తెలిపారు. ఈ పథకం కింద ప్రోత్సాహకాలు పొందిన సంస్థలలో 80 శాతానికి పైగా, 25 కంటే తక్కువ మంది కార్మికులు ఉన్న చిన్న తరహా పరిశ్రమలేనని ఆయన చెప్పారు. తమ

మొదటి ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందే యువతకు రెండు విడతల్లో 15 వేల రూపాయల వరకు ప్రోత్సాహకం లభిస్తుందని డాక్టర్ మాండవీయ తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా 15 లక్షల మందికి పైగా లబ్ధిదారుల ఖాతాల్లోకి ఈ ప్రోత్సాహకాలను బదిలీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

NSD

**PM - KISAN SCHEME:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా తారకేశ్వర్ నుండి 'ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి' పథకం 23వ విడత నిధులను విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా 9.44 కోట్లకు పైగా రైతులకు చెందిన బ్యాంక్ ఖాతాల్లోకి 18 వేల 880 కోట్ల రూపాయల కంటే ఎక్కువ మొత్తాన్ని నేరుగా బదిలీ చేయనున్నట్లు వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ విడత ద్వారా 2.18 కోట్లకు పైగా మహిళా రైతులు కూడా ప్రయోజనం పొందనున్నారు. ఈ విడుదలతో, ఫిబ్రవరి 2019లో ప్రారంభమైనప్పటి నుండి పీఎం-కిసాన్ పథకం కింద పంపిణీ చేసిన మొత్తం నిధులు 4.46 లక్షల కోట్ల రూపాయలను దాటనున్నాయి. కేవలం పశ్చిమ బెంగాల్‌లోనే, తాజా విడత కింద 45.35 లక్షల మందికి పైగా రైతులు 907 కోట్ల రూపాయల కంటే ఎక్కువ మొత్తాన్ని అందుకోనున్నారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లో పలు కీలక వ్యవసాయ కార్యక్రమాలను కూడా ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు.

NSD

**VB G RAM G- AREA OFFICERS**:

వచ్చే నెల 1వ తేదీ నుండి అమలులోకి రానున్న 'వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ ( గ్రామీణ)' చట్టం, 2025 విస్తృత అమల్లో సహాయపడేందుకు ప్రభుత్వం దేశవ్యాప్తంగా వందకు పైగా ఏరియా ఆఫీసర్లను మోహరించనుంది. ఈ బాధ్యతలకు సంబంధించి అధికారులకు అవగాహన కల్పించేందుకు, గ్రామీణ శాఖ మంత్రిత్వ శాఖ ఒక ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో చట్టం ముఖ్య లక్షణాలు,

అమలు విధానం, సంస్థాగత ఏర్పాట్లు, సాంకేతిక ఆధారిత పాలనా వ్యవస్థలు, రాష్ట్రాలు, జిల్లాలకు అందుబాటులో ఉండే సహాయక యంత్రాంగాలపై శిక్షణ ఇచ్చారు. తమ పర్యటనల్లో భాగంగా, ఏరియా ఆఫీసర్లు రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా పరిపాలనా యంత్రాంగాలు క్షేత్రస్థాయి సిబ్బందితో సంభాషిస్తారు. తద్వారా అమలు అవసరాలను అర్థం చేసుకోవడం, అనుభవాలు ఉత్తమ పద్ధతుల మార్పిడిని సులభతరం చేయడం, సామర్థ్య పెంపుదల ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడం కార్యాచరణ సమస్యల పరిష్కారంలో సహాయం చేయడం వంటివి చేస్తారు. ఈ ఏరియా ఆఫీసర్ల చొరవ సమన్వయాన్ని సులభతరం చేయడం, అమలు అనుభవాలను పంచుకోవడం, నిరంతర సంస్థాగత మద్దతును అందించడం ద్వారా ప్రారంభ దశలో రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలకు మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తుందని, తద్వారా వీబీ-జీ రామ్ జీ విధానంలోకి సజావుగా సమర్థవంతంగా మారేలా చూస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**PREZ-WORLD SICKLE CELL DAY**:

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వా జిల్లా ఓంకారేశ్వర్‌లో ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి కార్యాక్రమానికి హాజరయ్యారు. ఈ వేదిక వద్దకు చేరుకున్న రాష్ట్రపతికి గవర్నర్ మంగుభాయ్ పటేల్, ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ స్వాగతం పలికారు. ఈ సదస్సును ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తూ, జాతీయ సికిల్ సెల్ అనీమియా నిర్మూలన మిషన్ కింద సాధించిన విజయాలకు గాను రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. ఈ మిషన్ కింద రాష్ట్రం పలు రంగాలలో గణనీయమైన పురోగతిని సాధించిందని రాష్ట్రపతి పేర్కొన్నారు. 2023లో ఈ జాతీయ మిషన్‌ను ప్రారంభించినప్పుడు నిర్దేశించుకున్న ముఖ్యమైన లక్ష్యాలలో పెద్ద ఎత్తున స్క్రీనింగ్ చేయడం ఒకటని, ఆ లక్ష్యాన్ని గడువు కంటే ముందే సాధించడం సంతృప్తికరమైన విషయమని ఆమె అన్నారు.

**బైట్ ... ద్రౌపది ముర్ము**

ఈ కార్యక్రమం సందర్భంగా జాతీయ సికిల్ సెల్ అనీమియా నిర్మూలన మిషన్-2047 కింద ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక ప్రదర్శనను రాష్ట్రపతి ముర్ము సందర్శించారు. సికిల్ సెల్ వ్యాధి నివారణ, నిర్ధారణ చికిత్సకు సంబంధించిన వివిధ కార్యక్రమాలను ఈ ప్రదర్శనలో ప్రదర్శించారు.

NSD

**NADDA-SICKLE CELL**:

ప్రపంచ సికిల్ సెల్ అవగాహనా దినోత్సవం సందర్భంగా, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఆరోగ్యకరమైన మరింత సమానత్వంతో కూడిన దేశాన్ని నిర్మించాలనే ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన నడ్డా, జాతీయ సికిల్ సెల్ అనీమియా నిర్మూలన మిషన్ కింద ఇప్పటివరకు 7.19 కోట్లకు పైగా ప్రజలకు స్క్రీనింగ్ నిర్వహించామని, వారిలో 20 లక్షల మందికి పైగా వాహకులను గుర్తించామని పేర్కొన్నారు. ఈ మిషన్ కింద 2.46 లక్షల మందికి పైగా వ్యక్తులు సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్నట్లు నిర్ధారణ అయిందని, అలాగే 4 కోట్లకు పైగా సికిల్ సెల్ కార్డులను పంపిణీ చేశామని ఆయన తెలిపారు.

NSD

**HEALTH- HPV**:

దేశ వ్యాప్తంగా చేపట్టిన హ్యూమన్ పాపిల్లోమావైరస్ వ్యాక్సినేషన్ డ్రైవ్ కేవలం మూడు నెలల్లోనే దాదాపు 50 లక్షల డోసుల మైలురాయిని చేరుకుందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ విజయం యువతుల ప్రాణాలను రక్షించడంలో మునుపెన్నడూ లేని స్థాయి వేగాన్ని, అత్యవసరతను నిబద్ధతను ప్రతిబింబిస్తోంది. సోషల్ మీడియా వేదికగా మంత్రిత్వ శాఖ స్పందిస్తూ, ఈ ప్రచారం తీవ్రమైన వేగాన్ని పుంజుకుందని, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలు 100 శాతం లక్ష్యాన్ని సాధించగా, మిజోరాం తన లక్షిత జనాభాలో 93 శాతానికి చేరుకుందని పేర్కొంది. ఈ పురోగతి భారతదేశ ప్రజారోగ్య వ్యవస్థ

యొక్క పటిష్టతను  దేశవ్యాప్తంగా ఉన్న ఫ్రంట్‌లైన్ ఆరోగ్య కార్యకర్తల అలసట లేని శ్రమను తెలియజేస్తోందని పేర్కొంది.

NSD

**NTA- NEET UG EXAM**:

ఆదివారం నాడు జరగబోయే  నేషనల్ ఎలిజిబిలిటీ-కమ్-ఎంట్రన్స్ టెస్ట్-అండర్ గ్రాడ్యుయేట్ (NEET-UG) పునఃపరీక్షకు హాజరవుతున్న అభ్యర్థుల కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఒక అధికారిక వాట్సాప్ కమ్యూనికేషన్ ఛానల్‌ను ప్రారంభించింది. అన్ని అధికారిక వాట్సాప్ సందేశాలు +91 78 27 98 02 87 నంబర్ గల ఎన్‌టీఏ వెరిఫైడ్ ఖాతా నుండి మాత్రమే పంపబడతాయని స్పష్టం చేసింది. ఎన్‌టీఏ నుండి వచ్చినట్లుగా క్లెయిమ్ చేసే ఏ సందేశాన్నైనా నమ్మే ముందు బ్లూ వెరిఫికేషన్ టిక్ "National Testing Agency" అనే పేరు ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని అభ్యర్థులకు ఏజెన్సీ సూచించింది. జూన్ 21న జరిగే పునఃపరీక్ష కోసం ఇప్పటికే తమ అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకున్న అభ్యర్థులు వాటిని మళ్లీ డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన అవసరం లేదని కూడా ఎన్‌టీఏ స్పష్టం చేసింది.

NSD

**MEA- BIMAL N PATEL**:

ఇంటర్నేషనల్ ట్రిబ్యునల్ ఫర్ ది లా ఆఫ్ ది సీ న్యాయమూర్తిగా 2026-2035 కాలానికి భారతదేశ అభ్యర్థి ప్రొఫెసర్ బిమల్ ఎన్. పటేల్ ఎన్నికయ్యారు. భారతదేశంపై నమ్మకం ఉంచినందుకు సభ్య దేశాలకు న్యూఢిల్లీ కృతజ్ఞతలు తెలిపింది. ఈ కీలకమైన మైలురాయిని సోషల్ మీడియా వేదికగా తెలియజేస్తూ, విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ప్రొఫెసర్ పటేల్‌తో పాటు ట్రిబ్యునల్‌కు ఎన్నికైన ఇతర విశిష్ట సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు.

NSD

**IMD-WEATHER:**

అస్సాం, మేఘాలయ, ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కింలలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ సిక్కింలలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు ఉరుములు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది.

NSD

ఫిఫా ప్రపంచకప్:

ఫిఫా ప్రపంచకప్‌లో భాగంగా ఈరోజు మెక్సికోలోని గ్వాడలజారా స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో దక్షిణ కొరియాపై 1-0 తేడాతో విజయం సాధించిన మెక్సికో, నాకౌట్ రౌండ్ ఆఫ్ 32కు అర్హత సాధించిన మొదటి దేశంగా అవతరించింది.

NSD

**PM – VBRY:** Prime Minister Narendra Modi will disburse incentives worth two thousand 400 crore rupees under the Pradhan Mantri Viksit Bharat Rozgar Yojana (PM-VBRY) in New Delhi today. Labour and Employment Minister Dr Mansukh Mandaviya said that since August last year, more than 63 lakh employees have been brought into the formal workforce under PM-VBRY, of whom nearly 30 per cent are women. He said that over 80 per cent of establishments, incentivised under this scheme, are small enterprises with fewer than 25 workers. Dr Mandaviya said that the youth securing their first government job will receive an incentive of up to 15 thousand rupees in two installments. He stated that the incentives will be transferred through Direct Benefit Transfer to more than 15 lakh beneficiaries during the programme.

**PM - KISAN SCHEME:** Prime Minister Narendra Modi will release the 23rd instalment of the Pradhan Mantri Kisan Samman Nidhi (PM-KISAN) scheme from Tarakeswar in Hooghly district of West Bengal tomorrow. The Ministry of Agriculture and Farmers Welfare informed that more than 18 thousand 880 crore rupees will be transferred directly into the bank accounts of over 9.44 crore farmers across the country. More than 2.18 crore women farmers will also benefit from the instalment. With this release, the total

disbursement under the PM-KISAN scheme since its launch in February 2019 will exceed 4.46 lakh crore rupees. In West Bengal alone, over 45.35 lakh farmers will receive more than 907 crore rupees under the latest instalment. On the occasion, the Prime Minister will also launch several key agriculture initiatives in West Bengal.

**TRIPTI : PAWAN DP-I 19.06.2026**

**PREZ-WORLD SICKLE CELL DAY**

President Droupadi Murmu today attended a state-level programme organised on the occasion of World Sickle Cell Day in Omkareshwar, in Madhya Pradesh's Khandwa district. Governor Mangubhai Patel and Chief Minister Dr Mohan Yadav welcomed the President at the venue. Addressing the gathering, President Droupadi Murmu praised the state government for its achievements under the National Sickle Cell Anaemia Elimination Mission. The President said, the state has made significant progress on several fronts under the mission. The President noted that one of the key goals set at the launch of the National Mission in 2023 was large-scale screening, and it is a matter of satisfaction that the target has been achieved ahead of schedule. During the programme, President Murmu visited a special exhibition set up under the National Sickle Cell Anaemia Elimination Mission-2047. The exhibition showcased various initiatives related to the prevention, diagnosis and treatment of sickle cell disease.

Departments including Tribal Affairs, Scheduled Caste Welfare, Medical Education, Public Health and AYUSH presented information on healthcare services, awareness campaigns and welfare schemes being implemented for sickle cell patients. The exhibition also highlighted the work of mobile medical units operating in tribal areas.

Officials briefed the President about screening campaigns, genetic counselling services, free treatment facilities, as well as digital platforms and future plans under the mission. In the next phase of her visit, the President will travel to Rairangpur in Odisha, where she is scheduled to inaugurate several development projects.

<><><>**ABHINAV GOEL/BHOPAL/MAIL/1208**

**TRIPTI DP-I 19.06.2026**

**VB G RAM G- AREA OFFICERS**

Government will be deploying over a hundred Area Officers across the country to support the rollout of the Viksit Bharat-Guarantee for Rozgar and Ajeevika Mission (Gramin) (VB-G RAM G) Act, 2025, which will come into force on the 1st of next month. In order to orient the officers for the role, the Ministry of Rural Development also organised a dedicated orientation programme covering the key features of the Act, implementation framework, institutional arrangements, technology-enabled governance systems and support mechanisms available to States and districts. During their visits, Area Officers will interact with State Governments, district administrations and field-level functionaries to understand implementation requirements, facilitate exchange of experiences and good practices, support capacity-building efforts and assist in resolving operational issues. The Ministry said that the Area Officer initiative is expected to play an important role in supporting States and Union Territories (UTs) during the rollout phase by facilitating coordination, sharing implementation experiences and providing continuous institutional support, thereby helping ensure a smooth and effective transition to the VB-G RAM G framework.

The government has undertaken several extensive preparatory measures to ensure readiness across the country. These include approval of an interim allocation of more than 95 thousand crore rupees for Financial Year 2026-27, onboarding of all States and UTs onto the DBT-SPARSH platform, completion of e-KYC for nearly 93 per cent of active workers, rollout of the Face Authentication-based Attendance System nationwide, development of dedicated digital platforms and large-scale capacity-building initiatives. The Rural Development Ministry noted that 27 States and Union Territories have already made budgetary provisions for implementation of the Act, while six States or UTs have notified their State Schemes under the VB-G RAM G framework.

**<><> SAUMYA/PRIYA/1139**

**TRIPTI DP-I 19.06.2026**

**NADDA-SICKLE CELL**

On the occasion of World Sickle Cell Awareness Day, Union Health Minister Jagat Prakash Nadda has reaffirmed the government's commitment to building a healthier and more equitable nation. In a social media post, Mr Nadda noted that over 7.19 crore individuals have been screened under the National Sickle Cell Anaemia Elimination Mission, with more than 20 lakh carriers identified. He added that over 2.46 lakh persons have been diagnosed with Sickle Cell Disease and more than 4 crore Sickle Cell Cards have been distributed under the mission. Mr Nadda said, these achievements reflect the government's collective efforts to ensure early diagnosis, timely treatment, genetic counselling and comprehensive care, particularly among tribal populations and vulnerable communities. He also called upon people to continue working together towards the shared goal of eliminating Sickle Cell Disease as a public health challenge by 2047.

**<><>SAUMYA/PRIYA/1144**

**IMD-WEATHER:** India Meteorological Department (IMD) has forecast heavy rainfall today at isolated places over Assam, Meghalaya, Sub-Himalayan West Bengal and Sikkim. Moderate to heavy rainfall is also expected over Arunachal Pradesh, Bihar, Nagaland, Manipur, Mizoram, Tripura, Tamil Nadu, Puducherry, and Karaikal during the day. According to the Met Department, thunderstorms accompanied by hailstorms are expected today over Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh, Gilgit, Muzaffarabad and Uttarakhand. Places over Delhi, Haryana, Chandigarh, Punjab, Tamil Nadu, Puducherry, Karaikal, Telangana, West Bengal and Sikkim are likely to witness thunderstorms and gusty winds today. IMD said thunder squalls are likely over parts of Bihar, Rajasthan, Odisha, Jharkhand and Madhya Pradesh. Meanwhile, heatwave conditions are expected to persist today over Maharashtra, Telangana and Uttar Pradesh. Andhra Pradesh, Gangetic West Bengal, Konkan, Goa and Odisha are likely to experience hot and humid weather conditions today.